...ాన్యం

...ఫియులైనా వ్యక్తిగత పరిచయాలకు కూడా
...ఎంత ఎక్కువ మందితో మీకు మంచి పరిచ
...ది. బయట మాట్లాడేటప్పుడు ఇంటర్నెట్‌లో
...డ్జ్ మిమ్మల్ని నలుగురిలో ప్రత్యేకంగా కని
... నిర్వహించే సెమినార్లు, ఫంక్షన్లకు
...పాత పరిచయాలను మరోసారి
...లో వస్తున్న మార్పులపై
...ాన్ఫరెన్స్‌లకు వెళ్లండి.
...సినవారితో పరిచ
...యాలు,
...ుకునేం

...నంత త్వరగా బయటకు రండి.

Positive Talk

# ఇప్పుడు ఉద్యోగం మారడం కరెక్టేనా?

**ప్రశ్న:** నా పేరు సతీష్. వయసు 44 సంవత్సరాలు. నేను 17 ఏళ్లుగా బీమా రంగంలోని ప్రైవేట్ సెక్టర్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నాను. కొద్దికాలంగా ఈ జాబ్ అంటే విసుగు పుడుతోంది. అందువల్ల మరో రంగంలోకి మారాలని అనుకుంటున్నాను. (మరో మూడేళ్లు ఈ కంపెనీలోనే ఉంటే నాకు పెన్షన్ పొందే అర్హత వస్తుంది). ఈ సమయంలో ఉద్యోగం మారడం కరక్టేనా? నాకు ప్రయాణాలు చేయడం, కొత్త ప్రాంతంలో ఉండటం చాలా ఇష్టం. వీటికి అనుగుణంగా నాకు సూటయ్యే ఉద్యోగం వెతుక్కోవాలని అనుకుంటున్నాను. ఈ విషయంలో నాకు తగిన సలహా ఇవ్వండి.

- ఎం. సతీష్ కుమార్ (ఈ-మెయిల్)

**సమాధానం:** డియర్ సతీష్, ఉద్యోగం చెయ్యడానికి ప్రతి ఒక్కరికీ రకరకాలైన కారణాలు ఉంటాయి. కుటుంబ పోషణకు కొందరు, ఇష్టంతో కొందరు, కాలక్షేపానికి మరికొందరు జాబ్స్‌లో చేరుతుంటారు మరో మూడేళ్లలో మీకు పెన్షన్ పొందే అర్హత వస్తుందని రాశారు. ఈ సమయంలో జాబ్ మారాలనుకోవడం సరికాదు. ఈ మూడేళ్లు అదే ఉద్యోగంలో కొనసాగండి. ఆ తర్వాత ఏ జాబ్‌లో చేరాలో ప్లాన్ చేసుకోండి. ఈ సమయంలో మీరు ఏ రంగంలోకి మారాలనుకుంటున్నారో దానికి సంబంధించిన అంశాలపై పట్టు సాధించండి. దానికి అవసరమైన శిక్షణ తీసుకోండి. ఆ రంగంలో పని చేస్తున్నవారితో పరిచయాలు పెంచుకోండి. మీకు బాగా సూటయ్యే రంగం టీచింగ్. వారంలో కొన్ని రోజులు ఏదైనా కాలేజీలో పార్ట్‌టైమ్ లెక్చర్లు ఇవ్వండి. మీవంటి అనుభవం కలిగిన వారితో విద్యార్థులకు పాఠాలు చెప్పించడానికి కాలేజీలు ఎదురుచూస్తుంటాయి. ప్రయాణాలు చేయడం అంటే ఇష్టమని చెప్పారు కాబట్టి ట్రావెల్/ టూరిజం రంగంలో ఉద్యోగం చేయొచ్చు లేదా సొంతగానూ ఉపాధి పొందే అవకాశం ఉంది. బీమా రంగంలో మీకు ఉన్న అనుభవంతో ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్స్‌లోచేరొచ్చు. అవసరం అనుకుంటే కెరీర్ కన్సల్టెంట్‌లను కలిసి వారితో చర్చించండి. ఆల్ ద బెస్ట్!



రేవతి తురగా,
ఇన్‌స్పిరేషనల్ స్పీకర్

జాబ్‌లో ఎదుగుదల, ఉద్యోగంలో ఇబ్బందులు, ఆఫీస్ టైం మేనేజ్‌మెంట్, పనిలో ఒత్తిడి తదితర జాబ్ రిలేటెడ్ ప్రాబ్లమ్స్‌కు ఇంటర్నేషనల్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్, తురగా రేవతి సమాధానాలు ఇస్తారు. పాజిటివ్ టాక్ శీర్షికలో 15 రోజులకు ఒకసారి వీటిని ప్రచురిస్తాం. టెక్ మహీంద్ర, జిఇ, విప్రో, ఒరాకిల్, డెలాయిట్, ఐఎస్‌బి, బీహెచ్‌ఈఎల్ తదితర టాప్ సంస్థలకు రేవతి సేవలందిస్తున్నారు. మీ సమస్యలను jobcorner@andhrajyothy.comకు మెయిల్ చేసి సమాధానం పొందవచ్చు.